సాక్షి విశాఖపట్నం

ఆదివారం । 24 । ఆగస్టు । 2025



ఏపీఎల్ విజేత తుంగభద్ర వారియర్స్

ఏపీఎల్ నాలుగో సీజన్ విజేతగా తుంగభద్ర వారియర్స్ నిలిచింది. అమరావతి రాయల్స్‌పై ఐదు వికెట్ల తేడాతో విజయం సాధించి ట్రోఫీని కైవసం చేసుకుంది. 8లో

న్యూస్‌రీల్

దివ్యాంగుల సేవలో ఈ.కో.రైల్వే ముందడుగు



సహాయక బూత్

తాటిచెట్లపాలెం: దివ్యాంగుల కోసం ఈస్ట్‌కోస్ట్ రైల్వే, వాల్తేరు డివిజన్ ఒక కొత్త కార్యక్రమాన్ని ప్రారంభించనుంది. ఇందులో భాగంగా ఎన్ఎస్‌జీ-1 నుంచి ఎన్ఎస్‌జీ-3 కేటగిరీల కింద ఉన్న అన్ని రైల్వే స్టేషన్లలో దివ్యాంగ సహాయక బూత్‌లను ఏర్పాటు చేయనున్నారు. ఈ బూత్‌ల ద్వారా దివ్యాంగులకు అవసరమైన సలహాలు, సహాయం, వీల్‌చైర్లు, ఇతర పరికరాలను ఉచితంగా అందించనున్నారు. ఈ బూత్‌ల నిర్వహణ కోసం దివ్యాంగుల సేవలో ఉన్న స్వచ్ఛంద సంస్థల సహకారాన్ని కోరుతోంది. ఆసక్తిగల స్వచ్ఛంద సంస్థలు తమ సిబ్బందిని ఈ బూత్‌లలో ఉంచి, దివ్యాంగులకు సహాయం అందించాలి. ఎంపికైన సిబ్బందికి ప్రత్యేక శిక్షణ కూడా ఇవ్వనున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనాలనుకునే స్వచ్ఛంద సంస్థలు తమ ఆసక్తిని సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్, వాల్తేరు డివిజన్ కార్యాలయంలో అందజేయవచ్చు లేదా watsrdcm@gmail.com మెయిల్ చేయవచ్చు.

ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ యాక్టు అమలు చెయ్యాలి



మాట్లాడుతున్న కార్మిక శాఖ జేసీ రామారావు

సీతంపేట: మోటార్ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ యాక్టు 1961 నిబంధనలను సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం యజమాన్యాలు కచ్చితంగా పాటించాలని జాయింట్ లేబర్ కమిషనర్ ఎం. రామారావు స్పష్టం చేశారు. శనివారం అక్కయ్యపాలెంలోని సంస్థ కార్యాలయంలో ట్రాన్స్‌పోర్ట్ యాజమాన్యాలతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. డ్రైవర్ల పనిగంటలు, విశ్రాంతి వ్యవధి విషయంలో ఎలాంటి సడలింపులు ఉండబోవని తెలిపారు. జిల్లా ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ జయప్రకాశ్ మాట్లాడుతూ ప్రతి 350 కిలోమీటర్ల డ్రైవింగ్ తర్వాత డ్రైవర్లకు తప్పనిసరిగా విశ్రాంతి ఇవ్వాలని సూచించారు. గతంలో కొన్ని సడలింపులు ఇచ్చినా, సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఇకపై వీటిని కఠినంగా అమలు చేయాలని అన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎంటీఎబ్ల్యూ-ఐసీబీ-ఏపీ-జీవోవీ.ఐఎన్ వెబ్ పోర్టల్‌లో వాహనాలు, డ్రైవర్లు, క్లీనర్ల వివరాలను నమోదు చేయాలని సూచించారు. అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ లోవకుమార్ పోర్టల్‌లో వివరాలు నమోదు చేసే విధానాన్ని వివరించారు. మరో అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ శైలేష్ కుమార్ సర్కిల్-4 ఇండివిడ్యువల్ కంట్రోల్ బుక్‌ను ఆన్‌లైన్‌లో నిర్వహించే విధానాన్ని, అలాగే మాన్యువల్ రికార్డుల నిర్వహణను వివరించారు.

26న రాజ్‌నాథ్ సింగ్ రాక

మహారాణిపేట: కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఈనెల 26న విశాఖ వస్తున్నారు. నగరంలో ఏర్పాటు చేసిన వివిధ కార్యక్రమాల్లో పాల్గొంటారని అధికారులు తెలిపారు.

29న సీఎం చంద్రబాబు రాక

మహారాణిపేట: ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ నెల 29న విశాఖ రానున్నారు. ఆ రోజు ఉదయం 11 గంటలకు విశాఖ విమానాశ్రయానికి చేరుకుని, అక్కడ నుంచి నోవాటెల్‌కు వస్తారు. అక్కడ జరిగే కార్యక్రమాల్లో పాల్గొని.. అనంతరం డబుల్ డెక్కర్ బస్సులను ప్రారంభిస్తారు. జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా శాప్ నిర్వహించిన అమరావతి చాంపియన్‌షిప్ ఫైనల్ పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేస్తారు. పోర్టు స్టేడియంలో ప్రో కబడ్డీ పోటీలను ప్రారంభిస్తారు. అనంతరం తెలుగు అధికార భాషా దినోత్సవంలో పాల్గొంటారు. అయితే సీఎం టూర్ అధికారికంగా ఖరారు కావాల్సి ఉంది. కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ ముఖ్యమంత్రి పర్యటించే ప్రదేశాలను పరిశీలించారు. పర్యటన ఏర్పాట్లపై శనివారం వీఎంఆర్డీఏ కమిషనర్ కె.ఎస్.విశ్వనాథన్, జేసీ మయూర్ అశోక్, జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్, టూరిజం, ఆంధ్రా యూనివర్సిటీ అధికారులతో కలెక్టర్ తన చాంబర్‌లో సమీక్షించారు.

‘ఉక్కు’ కోసం ఉమ్మడి పోరాటం

- రాజకీయాలకతీతంగా స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణను అడ్డుకుందాం
- హామీలు మరిచి కార్మికుల జీవితాలతో కూటమి ఆటలు
- త్వరలో కార్మిక సంఘాలు, నిర్వాసితులతో ఉమ్మడి కార్యాచరణ
- ఎమ్మెల్సీ, శాసనమండలి విపక్షనేత బొత్స సత్యనారాయణ వెల్లడి

సాక్షి, విశాఖపట్నం: ఆంధ్రుల ఆత్మగౌరవమైన విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ కాకుండా అడ్డుకుందామని శాసనమండలి విపక్షనేత బొత్స సత్యనారాయణ పిలుపునిచ్చారు. రాజకీయాలకు అతీతంగా, **ఈ విషయంలో ముందుకు వచ్చే అన్ని రాజకీయ పార్టీలతో కలిసి పోరాటానికి వైఎస్సార్ సీపీ సిద్ధంగా** ఉందని ఆయన స్పష్టం చేశారు. శనివారం లాసన్స్‌బే కాలనీలోని బొత్స క్యాంపు కార్యాలయంలో ప్రత్యేక సమావేశం జరిగింది. ఈ సమావేశానికి పార్టీ విశాఖ, అనకాపల్లి జిల్లాల అధ్యక్షులు కేకే రాజు, గుడివాడ అమర్‌నాథ్, ఎమ్మెల్సీలు వరుదు కల్యాణి, కుంభా రవిబాబు, మాజీ ఎమ్మెల్యేలు, జీవీఎంసీ కార్పొరేటర్లు, పార్టీ ముఖ్య నాయకులు హాజరయ్యారు.

ఈ సందర్భంగా బొత్స సత్యనారాయణ మాట్లాడారు. ‘విశాఖ ఉక్కు అనేది ఆంధ్రుల ఆత్మగౌరవానికి సంబంధించిన అంశం. స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణను అడ్డుకునేందుకు ఏ రాజకీయ పార్టీ కార్యాచరణ రూపొందించినా వైఎస్సార్ సీపీ మద్దతు ఇస్తుంది. ఎట్టి పరిస్థితుల్లోనూ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ కాకూడదన్నదే మా అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ధ్యేయం, మా పార్టీ లక్ష్యం.’ అని అన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ పరిరక్షణ కోసం, కార్మికుల కుటుంబాల భవిష్యత్తు కోసం కూటమి ప్రభుత్వం అఖిలపక్షాన్ని ఏర్పాటు చేసి ప్రధాని వద్దకు తీసుకెళ్తే.. తాము రావడానికి సిద్ధంగా ఉన్నామని తేల్చి చెప్పారు. తమ ప్రభుత్వ హయాంలో నాటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ కాకుండా అడ్డుకున్నారని ఈ సందర్భంగా గుర్తుచేశారు. 2024 ఎన్నికల ప్రచారంలో ‘మేము అధికారంలోకి వస్తే స్టీల్ ప్లాంట్‌ను ప్రైవేటీకరణ కానివ్వం’అని టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీల నేతలు ప్రగల్భాలు పలికారన్నారు. కానీ, నేడు అధికారంలోకి రాగానే అందుకు విరుద్ధంగా ప్రైవేటీకరణకు ముందడుగు వేస్తూ కార్మికుల జీవితాలతో ఆటలాడుతున్నారని బొత్స మండిపడ్డారు. కూటమి ప్రభుత్వ చర్యలను ఖండిస్తూ, త్వరలోనే అన్ని రాజకీయ పార్టీల నాయకులు, కార్మిక సంఘాల నాయకులు, స్టీల్ ప్లాంట్ నిర్వాసితులతో కలిసి ఉమ్మడి కార్యాచరణను రూపొందిస్తామని ప్రకటించారు.

సమావేశంలో నియోజకవర్గ సమన్వయకర్తలు వాసుపల్లి గణేష్‌కుమార్, మొల్లి అప్పారావు, తిప్పల దేవన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు తైనాల విజయకుమార్, తిప్పల గురుమూర్తి రెడ్డి, చింతలపూడి వెంకటరామయ్య, డిప్యూటీ మేయర్ కె.సతీష్, ముఖ్యనేతలు గొలగాని హరి వెంకట కుమారి, జియ్యాని శ్రీధర్, రవి రెడ్డి, వుడా రవి, రొంగలి జగన్నాథం, పురుకూటి అప్పారావు, ఫరూఖీ, జహీర్ అహ్మద్, కార్పొరేటర్లు బాణాల శ్రీనివాసరావు, అల్లు శంకరరావు, అక్కరమాని పద్మ రాము నాయుడు, దౌలపల్లి ఏడుకొండలరావు, కోరుకొండ స్వాతి దాస్, అక్కరమాని రోహిణి, కె.అనిల్ కుమార్‌రాజు, మొల్లి లక్ష్మి, నక్కిల లక్ష్మి, సాడి పద్మారెడ్డి, పి.వి.సురేష్, పల్లా అప్పలకొండ, బిపిన్ కుమార్ జైన్, తోట పద్మావతి, చెన్న జానకీరామ్, గుండపు నాగేశ్వరరావు, కోడిగుడ్ల పూర్ణిమ, వావిలపల్లి ప్రసాద్, రెయ్యి వెంకట రమణ, బర్కత్ అలీ, కె.వి.శశికళ, గులిగిందల లావణ్య, బల్ల లక్ష్మణ్, మహమ్మద్ ఇమ్రాన్, గుడివాడ సాయి అనూష లతీష్, ఉరుకూటి రామచంద్రరావు, కో-ఆప్షన్ సభ్యులు ఎం.డి షరీఫ్, ఫాతిమా రాణి, సేనాపతి అప్పారావు, ముష్వల సురేష్, పల్లా దుర్గ తదితరులు పాల్గొన్నారు.




మాట్లాడుతున్న శాసనమండలి విపక్షనేత బొత్స సత్యనారాయణ, చిత్రంలో వైఎస్సార్ సీపీ విశాఖ, అనకాపల్లి జిల్లాల అధ్యక్షులు కేకే రాజు, అమర్‌నాథ్, ఎమ్మెల్సీలు వరుదు కల్యాణి, కుంభా రవిబాబు, పార్టీ సమన్వయకర్తలు, ముఖ్య నేతలు

బార్లకు దరఖాస్తులు నిల్

ఇప్పటి వరకు రాని ఒక్క దరఖాస్తు

ఈ నెల 26తో ముగియనున్న గడువు



జీవీఎంసీ పరిధిలో 121 బార్లకు నోటిఫికేషన్ విడుదలై వారం రోజులైంది. ఇంకా రెండు రోజులు గడువుంది. కొత్త బార్ల కోసం భారీగా దరఖాస్తులు వచ్చేస్తాయని ప్రభుత్వం, ఎక్సైజ్ అధికారులు భావించారు. కానీ ఇప్పటి వరకు ఒక్కటి కూడా రాలేదు. దరఖాస్తుదారుల నుంచి కూడా భారీగా ఆదాయాన్ని ఆర్జించాలని భావించిన ప్రభుత్వం దరఖాస్తుకు ధరవత్తు సొమ్ము నాన్ రిఫండబుల్‌గా రూ.5 లక్షలు, అప్లికేషన్ ఫీజు రూ.10 వేలు వసూలు చేస్తోంది. ఒక్కో బార్‌కు కనీసం 4 దరఖాస్తులు రావాలని మెలిక పెట్టింది. లేనిపక్షంలో ఆ బార్‌కు లాటరీ నిర్వహించకూడదని ఆదేశించింది. దీని ప్రకారం తప్పనిసరిగా ఒక్కో బార్‌కు నలుగురు దరఖాస్తు చేయాల్సిందే. దీని ప్రకారం జిల్లాలో 121 బార్లకు కనీసం 4 దరఖాస్తుల చొప్పున లెక్కేసినా ప్రభుత్వానికి కచ్చితంగా రూ.24.68 కోట్లు ఆదాయం సమకూరుతుంది. ఇదిలా ఉంటే దరఖాస్తు సమర్పణకు ఇంకా సోమ, మంగళవారం మాత్రమే సమయముంది. దీంతో దరఖాస్తులు వచ్చేలా వ్యాపారులతో మాట్లాడాలని ప్రభుత్వం అధికారులపై ఒత్తిడి తీసుకొస్తున్నట్లు తెలుస్తోంది.

- వైన్‌షాపులకు పర్మిట్ రూమ్‌లు, బెల్టుషాపులతో తగ్గిన బార్ల ఆదాయం
- బార్ల నిర్వహణకు ముందుకు రాని వ్యాపారులు
- దరఖాస్తులు చేయాలని బతిమలాడుతున్న ఎక్సైజ్ అధికారులు
- జిల్లాలో 121 బార్లకు ఈ నెల 28న లాటరీ

విశాఖ సిటీ: కూటమి ప్రభుత్వం కొత్త బార్ పాలసీ అట్టర్ ఫ్లాప్ అయినట్లు కనిపిస్తోంది. ప్రభుత్వ ఖజానా నిండాలంటే మద్యం వ్యాపారంపైనే గంపెడాశలు పెట్టుకుంది. ఇందుకోసం కమీషన్లు తగ్గించి వ్యాపారులను.. ధరలు పెంచి మద్యం ప్రియులను దోచుకోవాలని నిర్ణయించింది. వ్యాపారాల పరిస్థితి, ప్రజల ఆరోగ్యంపై మాత్రం దృష్టి పెట్టడం లేదు. దీంతో జిల్లాలో బార్ల ఏర్పాటుకు వ్యాపారులు ముందుకు రావడం లేదు. కొత్త బార్ పాలసీ ప్రకారం ప్రభుత్వం జిల్లాకు 131 బార్లను కేటాయించింది. ఇందులో జనరల్ కేటగిరీకి 121, గీత కార్మికులకు 10 బార్లుగా నిర్ణయించింది. ఈ నెల 31వ తేదీతో ప్రస్తుతం నడుస్తున్న 117 బార్ల లైసెన్సులు ముగియనున్నాయి. వాటి స్థానంలో కొత్త బార్ల కోసం ఈ నెల 18న నోటిఫికేషన్ విడుదల చేశారు. జనరల్ కేటగిరీ బార్లకు అప్పటి నుంచే దరఖాస్తులను ఆహ్వానించారు. ఈ నెల 26వ తేదీ సాయంత్రం 5 గంటలతో దరఖాస్తుల సమర్పణకు గడువు ముగుస్తుంది. 28వ తేదీన వీఎంఆర్డీఏ చిల్డ్రన్స్ ఎరీనాలో లాటరీ ద్వారా బార్లను కేటాయించనున్నారు.

బార్లతో నష్టమే..

కూటమి ప్రభుత్వం వచ్చిన ప్రభుత్వ మద్యం దుకాణాలను మూసివేసి ప్రైవేటుకు అప్పగించింది. ప్రైవేటు వైన్‌షాపులు అధిక సంఖ్యలో ఏర్పాటు కావడంతో అప్పటి వరకు లాభాల్లో నడిచిన బార్లు నష్టాల్లోకి వెళ్లిపోయాయి. సందు, సందుల్లోను బెల్టు షాపులు పుట్టుకొచ్చేశాయి. దీంతో బార్లు ఖాళీ అయిపోయాయి. చీప్ లిక్కర్ వైన్‌షాపుల్లో దొరికేయడంతో బార్లకు వెళ్లే వారి సంఖ్య పడిపోయింది. ఫలితంగా ఎపుడూ చూడని విధంగా **బార్ల ముందు డిస్కౌంట్లు, ఆఫర్ల బోర్డులు** దర్శనమిచ్చాయి. ధరలు తగ్గించామంటూ బ్యానర్లు కట్టుకున్నారు. తాజాగా వైన్‌షాపుల వద్ద పర్మిట్ రూమ్‌లకు కూడా ప్రభుత్వం అనుమతిచ్చేసింది. దీంతో బార్లకు వెళ్లే వారి సంఖ్య ఇంకా పడిపోయింది. పైగా వైన్‌షాపులకు, బార్లకు ఒకే తరహా కమీషన్ ఇవ్వడంతో పాటు ఎమ్మెల్యేలకు 10, 15 శాతం వాటాలు, పోలీస్, ఎక్సైజ్ అధికారులు నెలవారీ మామూళ్లు ఇచ్చుకోవాల్సి వస్తోంది. ప్రస్తుత పరిస్థితుల్లో బార్ వ్యాపారంతో నష్టాలు చవిచూడాల్సి వస్తుందని వ్యాపారులు దీనిపై ఆసక్తి చూపించడం లేదు.

బతిమలాడుతున్న సీఐలు

ఇప్పటి వరకు ఒక్క దరఖాస్తు రాకపోవడంతో ప్రభుత్వం ఎక్సైజ్ అధికారులపై ఒత్తిడి తీసుకువస్తున్నట్లు సమాచారం. బార్లకు భారీగా దరఖాస్తులు వచ్చేలా చేయాలని మౌఖిక ఆదేశాలు జారీ చేసినట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ప్రస్తుత బార్ నిర్వాహకులను ఒప్పించే బాధ్యతలను ఎక్సైజ్ సీఐలకు అప్పగించినట్లు తెలుస్తోంది. దీంతో వీరు బార్ నిర్వాహకులతో పాటు గతంలో వైన్‌షాప్‌లకు దరఖాస్తులు చేసిన వారిని ఫోన్‌లో సంప్రదిస్తున్నట్లు టాక్ వినిపిస్తోంది. బార్‌లకు దరఖాస్తులు చేయాలని, మంచి ఆదాయం వస్తుందని వారిని ఒప్పించే ప్రయత్నాలు చేస్తున్నారు. అయితే గాజువాకకు చెందిన నలుగురు బార్ల నిర్వాహకులు మాత్రం ఈసారి వ్యాపారాన్ని మూసివేస్తున్నట్లు ఎక్సైజ్ అధికారులకు తేల్చి చెప్పినట్లు సమాచారం. బార్ స్థానంలో లాడ్జిలు, హోటళ్ల వ్యాపారం చేసుకుంటామని స్పష్టం చేయడంతో అధికారులు విస్తుపోతున్నారు. ఒక్క బార్‌కు ఒక్క దరఖాస్తు రానిపక్షంలో ఒక్కో దానికి నాలుగేసి దరఖాస్తులు వచ్చేలా చేయడం అధికారులకు తలనొప్పిగా మారింది. అయితే సోమ, మంగళవారాల్లో దరఖాస్తులు వస్తాయని అధికారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఎక్కడైనా ఒకటి, రెండు దరఖాస్తులు వచ్చే పక్షంలో అక్కడ లాటరీ నిలిచిపోకుండా అక్కడ నాలుగు దరఖాస్తులు వచ్చేలా డమ్మీ దరఖాస్తులు చేయించేందుకు బిగ్‌షాట్లతో సంప్రదింపులు జరుపుతున్నట్లు తెలుస్తోంది.

డీఎస్సీలో మహిళల సత్తా

- విడుదలైన మెరిట్ జాబితా
- సర్టిఫికెట్ల పరిశీలనకు ఏర్పాట్లు

ఆరిలోవ: రాష్ట్ర ప్రభుత్వం ఎట్టకేలకు డీఎస్సీ-2025 మెరిట్ జాబితాను శుక్రవారం రాత్రి విడుదల చేసింది. దీంతో అభ్యర్థుల్లో నెలకొన్న ఉత్కంఠకు తెరపడింది. తొలుత మెరిట్ జాబితా ఇవ్వకుండా నేరుగా అభ్యర్థుల సెల్‌ఫోన్లకు సందేశాలు పంపి, సర్టిఫికెట్ల పరిశీలనకు పిలవాలని ప్రభుత్వం భావించింది. అయితే ఇది అభ్యర్థులలో గందరగోళానికి దారితీయడంతో, ప్రభుత్వం స్పందించి కేటగిరీల వారీగా మెరిట్ జాబితాను విడుదల చేసింది.

1,139 పోస్టులకు 14,595 మంది పోటీ

ఉమ్మడి విశాఖపట్నం జిల్లాలో ఎస్జీటీ, స్కూల్ అసిస్టెంట్లు(ఎస్ఏ), పీఈటీలతో కలిపి మొత్తం 1,139 పోస్టులు ఉన్నాయి. ఈ ఉద్యోగాల కోసం అన్ని కేటగిరీల నుంచి 14,595 మంది అభ్యర్థులు పరీక్ష రాశారు. మొత్తం ఖాళీల్లో సెకండరీ గ్రేడ్ టీచర్స్ (ఎస్జీటీ) పోస్టులు 574 ఉండగా, మిగిలిన 565 పోస్టులు స్కూల్ అసిస్టెంట్ (గణితం, ఫిజికల్ సైన్స్, సోషల్ స్టడీస్, తెలుగు, హిందీ, సంస్కృతం, ఇంగ్లిష్, ఫిజికల్ ఎడ్యుకేషన్) కేటగిరీలకు చెందినవి. అభ్యర్థుల సర్టిఫికెట్ల పరిశీలనకు జిల్లా విద్యాశాఖ ఏర్పాట్లు చేస్తోంది.

జిల్లా స్థాయి టాపర్లు వీరే..

ఈ ఫలితాల్లో పలు కేటగిరీల్లో మహిళలు ప్రథమ స్థానాల్లో నిలిచి తమ ప్రతిభను చాటారు. ఎస్జీటీ కేటగిరీలో గనివాడ సుజాత(92.90 మార్కులు) ప్రథమ ర్యాంక్ సాధించగా, తాటికొండ ధనలక్ష్మి (92.58), కొల్లి శ్రీదేవి (92.02), ఆదిగర్ల సంధ్య (91.65) తర్వాతి స్థానాల్లో నిలిచారు. స్కూల్ అసిస్టెంట్లు(ఎస్ఏ) కేటగిరీలో గణితంలో సుంకరం విజయ్ (94.67), ఫిజికల్ సైన్స్‌లో ఎన్.శ్రీనివాస్(82.87), బయోలాజికల్ సైన్స్‌లో బోకం అనిత (89.71), సోషల్ స్టడీస్‌లో గెంజి రవి (87.28), తెలుగులో పంపోతు నాగేశ్వరరావు (85.40), ఇంగ్లిష్‌లో మరడాన శ్రావణి(86.13), హిందీలో కురచా జ్యోత్స్న (86.05), ఫిజికల్ ఎడ్యుకేషన్‌లో గొర్లె శివరామకృష్ణ (83.5) జిల్లా టాపర్లుగా నిలిచారు.

5 నుంచి వైజాగ్ ఫుడ్ ఫెస్టివల్



పోస్టర్‌ను విడుదల చేస్తున్న కలెక్టర్ హరేంధిర ప్రసాద్, టూరిజం అధికారులు

మహారాణిపేట: నగర ప్రజలకు, పర్యాటకుల కోసం సెప్టెంబర్ 5 నుంచి 7 వరకు బీచ్ రోడ్డులోని ఎంజీఎం గ్రౌండ్స్‌లో ‘వైజాగ్ ఫుడ్ ఫెస్టివల్’ నిర్వహించనున్నట్లు కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ తెలిపారు. శనివారం కలెక్టర్ కార్యాలయ వీసీ హాలులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పర్యాటక శాఖ, హోటల్స్ అండ్ రెస్టారెంట్స్ అసోసియేషన్, ఈవెంట్ మేనేజర్స్ అసోసియేషన్ సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. మూడు రోజుల ఫెస్టివల్‌లో ఉత్తరాంధ్ర సంప్రదాయ రుచులతో పాటు, దేశ విదేశాల వంటకాలతో దాదాపు 30కి పైగా స్టాల్స్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఫెస్టివల్‌కు ప్రవేశం ఉచితమని, ప్రజలను అలరించడానికి వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. సన్ స్కూల్ ఆధ్వర్యంలో చెఫ్‌లకు పోటీలు నిర్వహిస్తామన్నారు. నగరంలో పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేసేందుకు యుహెచ్2హెచ్ హెలికాప్టర్ మ్యూజియం, యాత్రి నివాస్ వంటివి అందుబాటులోకి తీసుకొచ్చామని, త్వరలో డబుల్ డెక్కర్ బస్సులను కూడా ప్రారంభిస్తామని తెలిపారు. అనంతరం వైజాగ్ ఫుడ్ ఫెస్టివల్ పోస్టర్‌ను టూరిజం శాఖ రీజనల్ డైరెక్టర్ జగదీష్, జిల్లా టూరిజం అధికారిణి మాధవిలతో కలసి కలెక్టర్ ఆవిష్కరించారు

ప్రజల ఆరోగ్య రక్షణే ధ్యేయం

సింహాచలం: ప్రజల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన ‘స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర’ కార్యక్రమంలో ప్రజలంతా భాగస్వాములు కావాలని నగర మేయర్ పీలా శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. శనివారం సింహాచలంలోని శ్రీ వరాహ లక్ష్మీనృసింహ స్వామి దేవస్థానంలో గల వరాహ పుష్కరిణి వద్ద కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్, జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్‌లతో కలిసి మేయర్ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ వర్షాకాలంలో వ్యాధులను నివారించడానికి ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రతను పాటించాలని సూచించారు. కలెక్టర్ హరేంధిర ప్రసాద్ మాట్లాడుతూ వర్షాకాలంలో దోమల వ్యాప్తి, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రజలంతా ‘మన ఆరోగ్యం-మన బాధ్యత’ అనే నినాదంతో ఈ కార్యక్రమాల్లో పాల్గొనాలని కోరారు. కాలువల్లో తాగునీటి పైపులైన్లు కలవడం వల్ల డయేరియా వంటి వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని హెచ్చరించారు. ఈ విషయంలో అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ మాట్లాడుతూ ప్రజలు వ్యర్థాలను తడి, పొడి చెత్తగా వేరు చేసి డస్ట్‌బిన్‌లలో వేసి జీవీఎంసీ వాహనానికి అందించాలని సూచించారు. మలేరియా, డెంగ్యూ, టైఫాయిడ్ వంటి వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. వినాయక చవితి సందర్భంగా పర్యావరణహితమైన మట్టి వినాయకుడి విగ్రహాలనే పూజించాలని కోరారు. అలాగే సింహాచలంలో బీఆర్‌టీఎస్ రోడ్డు విస్తరణలో ఆస్తులు కోల్పోయిన వారికి త్వరలోనే టీడీఆర్‌లు జారీ చేస్తామని వెల్లడించారు. సింహాచలం దేవస్థానం ఈవో వి.త్రినాథరావు మాట్లాడుతూ వరాహ పుష్కరిణిని అభివృద్ధి చేసేందుకు మేయర్, కలెక్టర్ సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా దోమల నియంత్రణకు కోనేరులో గంబూషియా చేపలను విడుదల చేశారు. అనంతరం పలువురికి వినాయక మట్టిప్రతిమలను అందజేశారు. కార్యక్రమంలో భాగంగా నేషనల్ సఫాయి కర్మచారి ఫైనాన్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆర్థిక సాయంతో రూ.37లక్షలతో కొనుగోలు చేసిన జేసీబీ, రెండు చైన్ మౌంటెడ్ మిషన్ జేఎస్ 81 వాహనాలను సబ్సిడీపై లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ అదనపు కమిషనర్ డి.వి. రమణమూర్తి పాల్గొన్నారు.



వినాయక ప్రతిమలు అందిస్తున్న కలెక్టర్ హరేంధిరప్రసాద్

దివ్యాంగులకు ప్రోత్సాహం

నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ శంఖబ్రత బాగ్చి

21వ స్పెషల్ ఒలింపిక్స్ 2025 ప్రారంభం



మాట్లాడుతున్న నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ శంఖబ్రత బాగ్చి



అల్లిపురం/విశాఖ స్పోర్ట్స్: ప్రత్యేక అవసరాలు ఉన్న దివ్యాంగులను ప్రోత్సహించాలని నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ శంఖబ్రత బాగ్చి పిలుపునిచ్చారు. శనివారం పోలీస్ బ్యారెక్స్‌లో జేసీఐ వైజాగ్ చాప్టర్ నిర్వహించిన 21వ స్పెషల్ ఒలింపిక్స్ 2025ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, క్రీడలు దివ్యాంగుల ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయని తెలిపారు. ఈ ఒలింపిక్స్‌లో 50 పాఠశాలల నుంచి బధిరులు, మానసిక దివ్యాంగులు సహా వందలాది మంది పాల్గొని వివిధ క్రీడల్లో తమ ప్రతిభను ప్రదర్శించారు.

వివిధ విభాగాల్లో విజేతలు

హియరింగ్ ఇంపైర్డ్ చాంపియన్స్
ప్రియదర్శిని సర్వీస్ సంస్థ

విజువల్లీ ఇంపైర్డ్ చాంపియన్స్
నేత్ర విద్యాలయం

ఫిజికల్లీ ఛాలెంజ్డ్ చాంపియన్స్
అసోసియేషన్ సాయి కొరియన్

ఇంటిలెక్చువల్లీ ఇంపైర్డ్ చాంపియన్స్
హిడెన్ స్ప్రౌట్స్



పరుగు పందెంలో..



జావెలిన్ త్రో..



షాట్‌పుట్‌లో పాల్గొన్న బధిర విద్యార్థిని

అప్పుడు వ్యతిరేకించి.. ఇప్పుడు వత్తాసు పలుకుతారా?

- మేయర్ పీలాపై ఆగ్రహం వ్యక్తం చేసిన కార్పొరేటర్ సాధిక్
- స్టడీ టూర్ కాంట్రాక్ట్ పాత వ్యక్తికి వద్దని డిమాండ్


మాట్లాడుతున్న సాధిక్

సీతంపేట: గతంలో నాలుగు సార్లు కార్పొరేటర్ల స్టడీ టూర్ కాంట్రాక్టు రమణకు అప్పగించినప్పుడు వ్యతిరేకించిన ప్రస్తుత మేయర్ పీలా శ్రీనివాసరావు, ఇప్పుడు అదే కాంట్రాక్టర్‌కు బాధ్యతలు అప్పగించడంలో దాగి ఉన్న మర్మమేమిటో చెప్పాలని 39వ వార్డు కార్పొరేటర్ మహమ్మద్ సాధిక్ ప్రశ్నించారు. ద్వారకానగర్ పౌరగ్రంథాలయంలో శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన ఈ విషయంపై మాట్లాడారు. ప్రతి ఏటా మాదిరిగానే జీవీఎంసీ కార్పొరేటర్ల స్టడీ టూర్‌కు సిద్ధం అవుతున్నారని, అయితే గతంలో సదరన్ ట్రావెల్స్ మేనేజర్‌గా పనిచేసిన రమణకు మళ్లీ టూర్ బాధ్యతలు అప్పగించడం కార్పొరేటర్ల భద్రతను గాలికి వదిలివేయడమేనని సాధిక్ ఆరోపించారు. గతంలో నాలుగుసార్లు నిర్వహించిన టూర్లలో తాము చాలా ఇబ్బందులు పడ్డామని, ముఖ్యంగా హిమాచల్ ప్రదేశ్‌లో బస్సుకు ప్రమాదం జరిగి 13 గంటలపాటు నరకయాతన అనుభవించామని గుర్తు చేశారు. మరోసారి బస్సు బ్రేకులు ఫెయిల్ కావడంతో కార్పొరేటర్లందరూ భయభ్రాంతులకు గురయ్యారని తెలిపారు. ఆ సందర్భంలో ప్రస్తుత మేయర్ పీలా శ్రీనివాసరావు కాంట్రాక్టర్ రమణపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారని, అతన్ని మార్చాలంటూ కౌన్సిల్‌లో ప్లకార్డులు పట్టుకున్నారని గుర్తు చేశారు. అప్పట్లో అవినీతి జరిగిందని ఆరోపించిన పీలా శ్రీనివాసరావు ఇప్పుడు మేయర్ అయ్యాక అదే వ్యక్తికి కాంట్రాక్టు ఇవ్వడం విడ్డూరంగా, దారుణంగా ఉందని మండిపడ్డారు. కార్పొరేటర్ల భద్రతపై మేయర్‌కు, కమిషనర్ కేతన్ గార్గ్‌కు లెక్కలేదా అని సాధిక్ ప్రశ్నించారు. శుక్రవారం జరిగిన కౌన్సిల్ సమావేశంలో భోజనాలు నాసిరకంగా ఉన్నాయని, వాటిని తిని తాను అనారోగ్యానికి గురయ్యానని తెలిపారు. కార్పొరేటర్ల భద్రతపై జీవీఎంసీ కమిషనర్ దృష్టి సారించాలని, స్టడీ టూర్ విషయంపై ముఖ్యమంత్రి చంద్రబాబు, జనసేన అధినేత పవన్ కల్యాణ్, అలాగే ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి లేఖ రాస్తానని ఆయన వెల్లడించారు.

ఏపీఎల్‌-4 చాంపియన్ తుంగభద్ర

ఫైనల్లో అమరావతి రాయల్స్‌పై ఘనవిజయం


అమరావతి రాయల్స్ జట్టు ఆటగాళ్లు

విశాఖ స్పోర్ట్స్: ఆంధ్ర ప్రీమియర్ లీగ్ (ఏపీఎల్) నాలుగో సీజన్ ట్రోఫీని తుంగభద్ర వారియర్స్ కైవసం చేసుకుంది. వైఎస్సార్ ఏసీఏ-వీడీసీఏ స్టేడియంలో శనివారం జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో.. అమరావతి రాయల్స్‌పై ఐదు వికెట్ల తేడాతో విజయం సాధించింది. క్వాలిఫయర్‌లో రాయల్స్ చేతిలో ఓటమిపాలైన వారియర్స్.. తుదిపోరులో ప్రతీకారం తీర్చుకుని టైటిల్‌ను ముద్దాడింది. టాస్ గెలిచిన తుంగభద్ర వారియర్స్ ఫీల్డింగ్ ఎంచుకోవడంతో అమరావతి రాయల్స్ మొదట బ్యాటింగ్‌కు దిగింది. ఓపెనర్లు కెప్టెన్ హనుమ విహారి, ప్రశాంత్ కుమార్ జట్టుకు అదిరిపోయే ఆరంభాన్నిచ్చారు. కేవలం నాలుగు ఓవర్లలోనే స్కోరుబోర్డుపై 50 పరుగులు చేర్చారు. ముఖ్యంగా ప్రశాంత్ (47 పరుగులు, 8 ఫోర్లు, 3 సిక్సర్లు) విధ్వంసకర ఇన్నింగ్స్ ఆడాడు. అయితే పవర్‌ప్లే చివరి బంతికి స్టీఫెన్ బౌలింగ్‌లో క్లీన్‌బౌల్డ్ అయి అర్ధశతకం చేజార్చుకున్నాడు. ఆ తర్వాత కెప్టెన్ హనుమ విహారి (51) బాధ్యతాయుతమైన బ్యాటింగ్‌తో రాణించాడు. చివర్లో పాండురంగ (22) మెరుపులు మెరిపించడంతో అమరావతి రాయల్స్ నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 194 పరుగులు సాధించింది. వారియర్స్ బౌలర్లలో శశికాంత్ మూడు, స్టీఫెన్ రెండు వికెట్లు పడగొట్టారు. 195 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన తుంగభద్ర వారియర్స్‌కు ఆరంభంలోనే కెప్టెన్ మహీప్ కుమార్ (3) రూపంలో ఎదురుదెబ్బ తగిలింది. ఆ తర్వాత క్రీజులోకి వచ్చిన రోహిత్ (63), మరో ఓపెనర్ జ్ఞానేశ్వర్ (66)తో కలిసి ఇన్నింగ్స్‌ను చక్కదిద్దాడు. వీరిద్దరూ అద్భుతమైన బ్యాటింగ్‌తో రెండో వికెట్‌కు కీలక భాగస్వామ్యం నెలకొల్పారు. పవర్‌ప్లేలో ఒక వికెట్ నష్టపోయినా 76 పరుగులు సాధించి లక్ష్యం దిశగా దూసుకెళ్లారు. జ్ఞానేశ్వర్ ఔటైన తర్వాత దత్తారెడ్డి 25, ఆనంద్ 14, శశికాంత్ 7 మిగిలిన పని పూర్తి చేశారు. మరో రెండు ఓవర్లు మిగిలి ఉండగానే 5 వికెట్లు కోల్పోయి వారియర్స్ లక్ష్యాన్ని ఛేదించి.. విజయకేతనం ఎగురవేసింది.

వేర్వేరు ఘటనల్లో ఇద్దరు ఆత్మహత్య


లాడ్జిలో ఆత్మహత్యకు పాల్పడ్డ వినాయక్

పీఎంపాలెం: స్థానిక పోలీస్ స్టేషన్ పరిధిలోని వేర్వేరు ప్రాంతాల్లో జరిగిన రెండు ఘటనల్లో ఇద్దరు ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఒక సంఘటన ఆర్.హెచ్.కాలనీలో జరగగా, రెండోది రుషికొండలోని ఓ లాడ్జిలో చోటుచేసుకుంది. ఈ ఘటనలకు సంబంధించి సీఐ జి.బాలకృష్ణ వెల్లడించిన వివరాలివి.

అనారోగ్యంతో కార్పెంటర్...

ఆర్.హెచ్.కాలనీలో నివసిస్తున్న కాసిరెడ్డి నూతన్ రాము(46) కార్పెంటర్ పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. అతని భార్య పార్వతి, కుమార్తెతో కలిసి ఏయూ క్వార్టర్స్‌లోని తన తల్లిదండ్రుల వద్ద ఉంటున్నారు. నూతన్ రాముకు మద్యం సేవించే అలవాటు ఉంది. ఇటీవల కుమారుడు మరణించడంతో మరింతగా మద్యానికి బానిసయ్యాడు. దీనికి తోడు తీవ్రమైన కడుపునొప్పితో బాధపడుతుండటంతో జీవితంపై విరక్తి చెందాడు. ఈ క్రమంలో ఆర్.హెచ్. కాలనీ నీళ్ల ట్యాంకు సమీపంలోని జీడి చెట్టుకు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. అతని భార్య పార్వతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కేజీహెచ్‌కు తరలించినట్లు సీఐ తెలిపారు.

అప్పుల బాధతో ఫైనాన్స్ ఉద్యోగి...

నగరంలోని దొండపర్తి ప్రాంతానికి చెందిన శంకర్ రామ్ రెడ్డి పెద్ద కుమారుడు సంపత్ వినాయక్ రెడ్డి (27) బజాజ్ ఫైనాన్స్‌లో సేల్స్ మేనేజర్‌గా పనిచేస్తున్నాడు. ఈ నెల 22న ఉద్యోగానికి వెళ్లిన అతను తిరిగి ఇంటికి రాలేదు. అతని ఫోన్ స్విచ్ ఆఫ్ చేసి ఉండటంతో కుటుంబ సభ్యులు ఆందోళన చెందారు. ఇంతలో అతని సహోద్యోగి గోవింద్ ఫోన్ చేసి.. సంపత్ వినాయక్ రెడ్డి రుషికొండలోని ఓ లాడ్జి గదిలో ఫ్యాన్‌కు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు అతని తండ్రికి సమాచారం అందించాడు. అప్పుల బాధ భరించలేకే అతను ఈ అఘాయిత్యానికి పాల్పడి ఉండవచ్చని పోలీసులు ప్రాథమికంగా భావిస్తున్నారు. పోలీసులు సంఘటనా స్థలాన్ని పరిశీలించి, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కేజీహెచ్‌కు తరలించారు. అతని తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సీఐ బాలకృష్ణ తెలిపారు.

డిగ్రీలో సింగిల్ మేజర్ విధానం రద్దు చేయాలి


ర్యాలీ చేస్తున్న విద్యార్థులు

విశాఖ విద్య: డిగ్రీ విద్యలో ప్రస్తుతం అమల్లో ఉన్న సింగిల్ మేజర్ విధానాన్ని రద్దు చేసి, పాత పద్ధతిలో మూడు సబ్జెక్టుల కాంబినేషన్‌ను తిరిగి ప్రవేశపెట్టాలని ఆల్ ఇండియా డెమొక్రటిక్ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్(ఏఐడీఎస్‌వో) డిమాండ్ చేసింది. ఈ అంశంపై విద్యార్థులు ర్యాలీ నిర్వహించి, వర్సిటీ పరిపాలన భవనం ఎదుట ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఏఐడీఎస్‌వో జిల్లా అధ్యక్షుడు కె.అభిలాష్ మాట్లాడుతూ.. సింగిల్ మేజర్ విధానం వల్ల విద్యార్థులు తాము ఎంచుకున్న సబ్జెక్టుపై సంపూర్ణ జ్ఞానాన్ని కోల్పోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. డిగ్రీ విద్యకు అవసరమైన ఇతర అనుబంధ సబ్జెక్టులను తొలగించడం వల్ల పరిమిత జ్ఞానంతో మిగిలిపోతున్నారని పేర్కొన్నారు. దీనికి బదులుగా పాత పద్ధతిలో ఉన్న మూడు కాంబినేషన్ సబ్జెక్టుల విధానాన్ని ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. కళాశాలల్లో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని అభిలాష్ కోరారు. సంఘం ఉపాధ్యక్షుడు బి.సంతోష్, చరణ్, సిద్ధు, సంతోష్ పాల్గొన్నారు.

రక్తదానం మహోన్నత సేవ


రక్తదాన శిబిరాన్ని సందర్శించిన కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్

మహారాణిపేట: రక్తదానం ఒక మహోన్నతమైన సేవ అని, ఇలాంటి శిబిరాలు సమాజంలో అనేకమంది ప్రాణాలను కాపాడటానికి ఎంతో దోహదపడతాయని కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ అన్నారు. శనివారం స్థానిక కేజీహెచ్‌లోని బ్లడ్ బ్యాంక్‌లో 18వ విశ్వ బంధుత్వ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన మెగా రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రక్తదానం చేయడానికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమాన్ని నిర్వహించిన బ్రహ్మకుమారీస్ సంస్థ నిర్వాహకులను ఆయన అభినందించారు. కార్యక్రమంలో బ్రహ్మకుమారీస్ సంస్థ సభ్యురాలు బీకే శివలీల , కేజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ఐ. వాణి, ఆంధ్రా మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ సంధ్యాదేవి, డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ రాధాకృష్ణ, సి.ఎస్.ఆర్.ఎం.ఓ. డాక్టర్ యు. శ్రీహరి, బ్రహ్మకుమారీస్ మెడిటేషన్ సెంటర్ (మహారాణిపేట) సభ్యులు, కేజీహెచ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

8,640 కిలోల పశు మాంసం పట్టివేత

ఆరిలోవ: జాతీయ రహదారిపై వాహనంలో తరలిస్తున్న పశుమాంసం ఆరిలోవ పోలీసులకు శనివారం పట్టుబడింది. ఆరిలోవ ఎస్‌ఐ శంకర్ తెలిపిన వివరాల ప్రకారం.. విజయనగరం నుంచి రాజమండ్రికి మినీ వ్యాన్‌లో కొందరు వ్యక్తులు 8,640 కిలోల పశుమాంసం తరలిస్తున్నారు. ఆరిలోవ పోలీసులు హనుమంతువాక వద్ద జాతీయ రహదారిపై శనివారం రాత్రి వాహనాల తనిఖీ చేపట్టారు. విజయనగరం నుంచి వస్తున్న మినీ వ్యాన్‌ను కూడా పరిశీలించగా పశుమాంసం కనించింది. దీంతో వ్యాన్‌తో పాటు పశుమాంసాన్ని స్వాధీనం చేసుకుని, ఇద్దర్ని అదుపులోకి తీసుకున్నారు. మరో ఇద్దరు వ్యక్తులు పరారయ్యారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

'ఉక్కు' ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఉద్యమం


ఐక్యత చాటుతున్న కార్మిక, ప్రజా సంఘాల జేఏసీ ప్రతినిధులు

డాబాగార్డెన్స్: విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఉద్యమం చేపట్టనున్నట్లు జిల్లా కార్మిక, ప్రజా సంఘాల జేఏసీ ప్రకటించింది. శనివారం జగదాంబ జంక్షన్‌లోని సిటు కార్యాలయంలో సీఎఫ్‌టీయూఐ జాతీయ అధ్యక్షుడు ఎస్.కనకారావు అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సీపీఐ అఖిల భారత మాజీ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్‌రెడ్డి మృతికి సంతాపం తెలిపారు. విశాఖ ఉక్కు పరిశ్రమను ఈవోఐ పేరిట ప్రైవేటీకరించడాన్ని జేఏసీ ప్రతినిధులు ఖండించారు. ఈ సందర్భంగా జేఏసీ చైర్మన్ ఎం.జగ్గునాయుడు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం విశాఖ స్టీల్ ప్లాంట్‌లోని 46 కీలక విభాగాలను ప్రైవేటీకరణ చేయడానికి సిద్ధమైందని ఆరోపించారు. దీని కోసం సెప్టెంబర్ 9 లోగా బిడ్లు వేయాలని ప్లాంట్ జనరల్ మేనేజర్ ద్వారా ప్రకటన జారీ చేసిందన్నారు. ఈవోఐ అనేది ప్రైవేటీకరణకు ఒక రూపమని, దీని ద్వారా బడా ప్రైవేట్ సంస్థలను రంగంలోకి దించుతారని ఆందోళన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వానికి, కేంద్రంలోని మోదీ ప్రభుత్వానికి అనుకూలంగా ఉండే సంస్థలకు ఈ విభాగాలను అప్పగిస్తారని, అధికారుల పాత్ర లేకుండా చేస్తారని పేర్కొన్నారు. ఈవోఐని రద్దు చేయాలని, ప్రైవేటీకరణను తక్షణమే ఆపాలని, తొలగించిన 5 వేల మంది కాంట్రాక్ట్ కార్మికులను విధుల్లోకి తీసుకోవాలని జేఏసీ డిమాండ్ చేసింది. ఇందులో భాగంగా ఈ నెల 24 నుంచి ప్రభుత్వ, ప్రైవేట్ రంగ సంస్థల వద్ద నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. సెప్టెంబర్ 3న జగదాంబ జంక్షన్ నుంచి కలెక్టరేట్ వరకు భారీ ప్రదర్శన నిర్వహిస్తామన్నారు. సమావేశంలో జేఏసీ ప్రతినిధులు ఆర్‌కేఎస్‌వీ కుమార్, పీవీ సురేష్, ఆర్.అనిల్‌కుమార్, నాగభూషణం, దేవ, కె.శంకరరావు, డి.శ్రీనివాసరావు, నాయిని బాబు, దేముడమ్మ, బి.ఈశ్వరమ్మ, బి.పద్మ తదితరులు పాల్గొన్నారు.

సండే క్లాసిఫైడ్స్ సాక్షి

Education

■ Open 10th, Inter అడ్మిషన్ జరుగుతున్నవి, అక్టోబర్ నెలలో Exams Pass గ్యారంటీ. డిగ్రీ ఫెయిల్ అయిన స్టూడెంట్స్ డిగ్రీ పాస్ అవకాశం కలదు. ఫోన్ : 79972 96796 [V- 12611]

■ 10th/Inter/Degree Failed.. complete in Short period and save Academic year and join for further studies in 2025-2026 Pass guarantee guidence. Ph : 90599 10102 [V- 2857]

Goods

INDUSTRY FOR SALE / LEASE

■ Small scale industry for lease and sale with running condition at Sabbavaram. Contact : 98490 14946 [SCA25007124]

Real Estate

బిల్డింగ్ అమ్మకం

■ సుజాతనగర్ అలివేలు మంగమ్మ గుడి దగ్గర ఉడా లే-అవుట్ 128 Sq.yds. బిల్డింగ్ G+3, 30 Feet రోడ్, 100% లోన్, 1.5 కోట్లు. ఫోన్ : 95155 47443, 70130 43334 [V- 14250]

భూమి అమ్మకం

■ అచ్యుతాపురం టు గాజువాక మెయిన్ రోడ్ ఫేసింగ్ 20 సెంట్ల భూమి సుమారు 960 గజాలు అమ్మకానికి కలదు. ఫోన్ : 93932 71777 [SCA25007293]

COMMERCIAL SPACE FOR SALE

■ (New) Commercial Space 3500 Sft. 3rd Floor, 3.70 Cr, Nr. Passport Office (Muralinagar) A to Z Real Eastate. Ph : 95421 56666 [V- 7273]

FOR SALE

■ BSNL POSTAL HOUSING SOCIETY Residential and Commercial Sites near Bengaluru International Airport. Rs:1400/- per sqft Bang on 8 Lane (330 feet Ring road) Booking Open for General public Call: 90715 34000 [QA-2295]

FLAT FOR SALE

■ 3 BHK, 1370 Sft. North Facing, 14 Years old Flat for Sale, 3rd Floor, Vijaya Rama Residency, Indira Nagar, Chinagadili. Ph : 98669 75568 [V- 14300]

FLATS FOR SALE
గాజువాకలో
3 బెడ్‌రూం ఫ్లాట్స్
కేవలం 36.99 లక్షలకే
(ఉచిత కార్ పార్కింగ్, క్లబ్ హౌస్ సదుపాయాలు, జనరేటర్, విద్యుత్ మరియు అన్ని సౌకర్యాలు కలవు)
కొన్ని ఫ్లాట్లు మాత్రమే
గృహప్రవేశానికి సిద్ధంగా కలవు
77939 31000

FLAT for SALE
3BHK - 1240 sft.
60 Sq.yds., UDS- South facing FLAT for sale with Car parking, Behind Eenadu & Rythu Bazar, SEETHAMMADHARA,Vizag.
98666 16467

■ Dlx. 2 BHK Flat E/F, 1000 Sft. + 80 Sft., Car Parking (12 Yrs. Old) fully Furnished, 3rd Flr. Lift & Generator @ TSN Colony, Dondaparthi, VSP. 69 Laks. Ph :98851 38848, 70935 08848 [SCA25007520]

■ 2BHK 1200 sft E/F, fully furnished with car parking flat for sale at JR nagar, behind Venkojipalem Bus stop, VIZAG Ph : 79895 65261 [SCA25007502]

■ Ready to occupy new 3 Bed Room, 1600 sft. N/F Flats for sale @ Lawsons Bay Colony, Vizag. Ph : 99492 92699 [V- 7241]

■ NEW 2BHK, 1050sft FLAT FOR SALE NEAR PENDURTHI LIFT, CAR PARKING, PUTTY WALLS, CEILING GENERATOR ContactPhonNumber:9849243243 [SCA25007316]

■ 2 BHK 1060sft.w/f 2years old semi furnished 39L teachers layout Sujathanagar Contact NUMBERS: 7997274447/8639168165 [SCA25007379]

■ Yendada & 2BHK Flat for sale W/F 1010 Sqft & Car parking, 9 years old MVV Buiders.Saparte walls & Double lift and 39 Sq UDS Prime location . Yendada NH Road Nearby9866243026 [SCA25007558]

■ Urgent Flat for sale @ Gajuwaka, Under construction 1400 Sft. 3BHK, Cost 65 Lak. Ph : 90000 00202. [V- 14265]

HOUSE FOR SALE

■ Pendurthi Rajayyapeta 133 Sq.Yds East Facing New Houses for Sale. Contact : 98480 19546 [V- 2941]

■ South-Facing, G+1 Old Tiled House for sale. 247 Sq.Yds. 25' Road, Lane Opp. BSNL Dabagardens. Ph : 94408 97480. No Agents please. [V- 14296]

■ House for sale, East Facing 50 Sq.Yds., P.M.Palem, 3rd Bus Stop, Opp. Sachivalayam. Ph : 80086 30918, 92475 89640 [SCA25007592]

RESORTS FOR SALE
గజపతినగరం మరుపల్లి హైవే రోడ్‌కి 1KM లో 3 ఎకరాలు జిరాయితీ భూమిలో 30 అ॥ రోడ్, 2 స్విమ్మింగ్ పూల్స్, 1 A/C రూమ్, 6 నాన్ A/C రూమ్స్, 1 కిచెన్, CC కెమెరాలు, 1 DJ లైన్ డాన్స్ ప్లాట్‌ఫామ్ & జనరేటర్‌తో అమ్మకానికి కలదు.
81792 13275

■ గాజువాక కూర్మన్నపాలెం తిరుమలనగర్‌లో ఉడా అప్రూవ్ 200 గజాల్లోని 3 ఫ్లోర్ గ్రౌండ్‌కాస్ గ్రౌండ్‌లో S/F ఇల్లు అమ్మకం. డైరెక్ట్ పార్టీస్ మాత్రమే. ఫోన్ : 98850 80092 [14297]

■ Individual House for Sale. S/F 210 Sq.yrds @ 75 Lakhs at Tirumala Nagar, Vadlapudi. Note - Road Pottu. Ph:9014242146. [SCA25007318]

■ పెందుర్తి జత్తాడలో G+3 (సెల్లార్ ఇండివిడ్యువల్ హౌస్) N/F, 1250 Sft., 140 Sq.yds, కార్ పార్కింగ్, 30 Ft. CC రోడ్, NH-16 రోడ్ దగ్గరలో. ఫోన్ : 99493 47651, 80965 89747 [SCA25006974]

■ చిన ముషిడివాడ - జోగులాంబ బస్‌స్టాప్ దరి 105 చ॥గ॥ E/F , సెల్లార్ + 2 BHK కొత్త ఇండిపెండెంట్ ఇల్లులు అమ్మకం. రెడిటూ ఆక్యుపై, లోన్ సౌకర్యం. ఫోన్ : 98498 21992 [V- 234]

■ రాంపురం జంక్షన్‌కు చేరువులో గల జనచైతన్య లే-అవుట్‌లో 152 గ॥లు S/E కార్నర్ 3 BHK & 116 గ॥ల ఈస్ట్ ఫేసింగ్ 2 BHK న్యూ ఇండివిడ్యువల్ బిల్డింగ్స్ అమ్మకమునకు కలవు. ఫోన్ : 91547 88788 [V- 14191]

LAND FOR SALE

■ మెగా అవకాడో ఫామ్‌ల్యాండ్ ఎకరం తీసుకున్న వారికి గజం 799/- మాత్రమే. 5 నుండి 60వ సంవత్సరం వరకు ఏటా 10 నుండి 15లక్షల వరకు ఆదాయం పొందవచ్చు. Ph:9133574455 [HA-4278]

PLOT FOR SALE

■ Beside Bhogapuram International Airport, VMRDA Approved,RERA Certified plots for sale, gated community plots. Price Starts from Rs. 16,999/-. Ph : 94413 75426 [V- 6807]

■ డైరెక్ట్ ఓనర్ భీమిలి దగ్గర ASR ఉడా లేఅవుట్‌లో 266 చ॥గ॥ ఉత్తర ఫేసింగ్ (ప్లాట్ నెం 11) భోగీస్థలం 56 లక్షలకే అమ్మకంనకు కలదు. ఫోన్ : 83330 85135 [SCA25007193]

TO-LET

■ 1150 Sft 2 Bedrooms Flat 2nd Floor for Rent (Office Purpose) at Bhanunagar, HB Colony, Near Krishna College, Visakhapatnam. Ph : 90591 87115 [SCA25007307]

TO-LET COMMERCIAL

■ ఆఫీసులకు, కోచింగ్ సెంటర్లకు 350 Sft. 2nd ఫ్లోర్ అద్దెకు ఇవ్వబడును. అక్కయ్యపాలెం మెయిన్ రోడ్, సాయిబాబా గుడి వెనుక. సంప్రదించండి : 82478 40509 [V- 12610]

DOCUMENT MISSING
I, GORSA NAGARATNAM W/o. G.Satyanarayana (Late), Resident of Falt No. 706, D-Block, MW & MK Park, Kurmanapalem, Visakhapatnam. I Have lost my Original Document No : 604/2017, Pedagantyada SRO, in the name of Late Gorsa Satyanarayana on 14.05.2025 while comming from Pedagantyada to Kurmannapalem. If found to any one Please contact No. 96422 84224

డాక్యుమెంట్లు పోయినవి
నేను అసగా, కర్రి సన్యాసిరావు తండ్రి నాగరాజు డో.నెం. 26-5-100, ప్రసాద్ గార్డెన్స్, పాతబస్టాండ్, విశాఖపట్నం-530001 నా యొక్క ఒరిజినల్ 10వ తరగతి మార్కుల లిస్టు ఇల్లు మారే సమయంలో కవరుతోపాటు పోయింది. ఎవరికైన దొరికినచో సంప్రదించండి
92466 99173

Services

BUSINESS OFFER

■ Ready to occupy : విజయనగరం జిల్లా, నెల్లిమర్ల మండలం, "మధుపాడ" గ్రామ పరిధిలో పంచాయితీ స్థలాలు 100 గజాలు 3.5 లక్షలకే. కావల్సినవారు సంప్ర. ఫోన్ : 63001 72408 [V- 2851]

GOLD LOANS

■ లోకేష్ గోల్డ్ లోన్స్ :- బ్యాంక్/ప్రైవేట్ తాకట్టులో ఉన్న బంగారాన్ని విడిపించి అదే రోజు మార్కెట్ రేటుకు కొనబడును. సంప్ర :- 98484 88068/ 77992 23300 [V- 14035]

■ GK Gold లోన్స్ :- బ్యాంకు/ప్రైవేట్ తనఖాలో వున్న బంగారాన్ని విడిపించి అదే రోజు మార్కెట్ ధరకు కొనబడును. లేదా అధిక ఋణం ఇప్పించబడును. ఫోన్ : 88977 31257 [SCA25007588]

OLD AGE HOME

■ Elder Home గాజువాక & అక్కయ్యపాలెం వృద్ధుల ఆశ్రమం. వృద్ధులకు మంచాన వున్న వారికి మంచి వాతావరణం, ఆరోగ్యకరమైన భోజనం 24 గం॥ వైద్యసేవ. హోమ్‌కేర్ సర్వీస్ కలదు. ఫోన్ : 87904 49799, 90103 92178 [SCA25007304]

Wanted

■ Wanted Sales manager & Digital Marketing Employee. Req. 1+ Year Exp. in sales of Life, General, Health Insurances & Mutual Funds. Ball Insurance Marketing, Yendada. Mail:contact@ballainsurance.com. Ph : 99873 24661 [SCA25007342]

CHANGE OF NAME
I, RONGALI VENKATA NAGAMANI, W/o R PEDDI NAIDU, previously called as R MANI, Resicing at Flat.No. 101, Venkat Sai Residency, Mathru Shree Nagar, Vuda Pahse-7, Vadlapudi, Gajuwaka, Visakhapatnam-530046, Now changed my name from R MANI (Old name) to RONGALI VENKATA NAGAMANI (New name). Henceforth I will be called as RONGALI VENKATA NAGAMANI for all purposes

CHANGE OF NAME
I, SHAIK SUBHANI (Old Name) W/o. SHAIK NAZEER HUSSAIN, R/o Flat No.302, 4th Floor, Fakeer Takiya, Near Masjid, Aditya Block A, Sunrise City, Kurmannapalem, Vadlapudi, Visakhapatnam -530046. My Name has been changed after marriage as TASLIMA SHAIK (New Name). Hereafter my name known as TASLIMA SHAIK W/o. SHAIK NAZEER HUSSAIN.

■ Wanted Female Front Office Executive, Marketing Executive, Solar Technicians. Muralinagar, VSKP. Ph : 90631 88191, 90631 88192 [2854]

■ Hyderabad ప్రక్కన నాగరకర్నూల్ జిల్లా యందు ఇంటి దగ్గర ఉండుటకు వాచ్ మాన్ కావలెను. జీ : 15,000/-, రూం+ఫుడ్ ఫ్రీ. ఫోన్ : 97014 39334, నో బ్రోకర్స్. [SCA25007438]

■ Hyderabad యందు ఇంటి పని చేయుటకు (ఆడ) పనిమనిషి కావలెను. జీ : 13,000/- టు 15,000/-, రూం+ఫుడ్ ఉచితం. ఫోన్ : 97014 39334, నో బ్రోకర్స్. [SCA25007436]

■ విజయవాహిని చారిటబుల్ ఫౌండేషన్, ASR జిల్లా చింతపల్లిలో పని చేయుటకు ప్రోగ్రామ్ మేనేజర్ - Livelihoods కావలెను. జీతం: 1 లక్ష వరకు (అనుభవాన్ని బట్టి) కనీసం 5-7 సం॥లు అనుభవం కలిగి ఉండవలెను. 30 ఆగష్టు 2025 లోపు మీ CVలను careers@vijayavahini.orgకు పంపగలరు. [B-643]

■ త్రివేణి హోంకేర్ హైదరాబాద్‌లో వృద్ధులను పేషెంట్లను చూసుకొనుటకు వర్కర్స్ /నర్సులు కావలెను. ఫ్రీ వసతి, ఫుడ్ జీ : 18K. Ph: 9640400073, 9160900024 [SCA25007487]

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించ వలసిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

జూనియర్ అసిస్టెంట్ల పదోన్నతుల్లో అన్యాయం

హైకోర్టు న్యాయవాది ఆవేదన



మద్దిలపాలెం: జీవీఎంసీలో జూనియర్ అసిస్టెంట్లకు పదోన్నతులు కల్పించడంలో నిబంధనలను పాటించాలని హైకోర్టు న్యాయవాది బెల్లం ఉమామహేశ్వరరావు డిమాండ్ చేశారు. ఈ విషయంలో అధికారులు నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించడంపై ఆయన తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. మద్దిలపాలెంలోని తన కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జూనియర్ అసిస్టెంట్లను సీనియర్ అసిస్టెంట్లుగా పదోన్నతి కల్పించే విధానంలో సీనియారిటీని పాటించకపోవడం దారుణమన్నారు. 2014 నుంచి జూనియర్ అసిస్టెంట్లుగా విధులు నిర్వహిస్తున్న కొంతమందికి సరైన పద్ధతిలో పదోన్నతి కల్పించకుండా, నిబంధనలకు వ్యతిరేకంగా జూనియర్లను సీనియర్లుగా, సీనియర్లను జూనియర్లుగా చూపిస్తూ పదోన్నతి కల్పించడం ఉద్యోగుల ప్రాథమిక హక్కులను కాలరాయడమేనన్నారు. ఈ నేపథ్యంలో బాధ్యతగల వ్యక్తిగా కొంతమంది బాధితుల తరపున తాను హైకోర్టులో రిట్ పిటిషన్ వేశానని తెలిపారు. ఇప్పటికైనా జీవీఎంసీ కమిషనర్, మేయర్ జూనియర్ అసిస్టెంట్ల పదోన్నతి విషయంలో ప్రత్యేక దృష్టి సారించి, 2014 నుంచి 2021 వరకు ఉన్న జాబితాలోని జూనియర్ అసిస్టెంట్లను సీనియారిటీ ఆధారంగా పదోన్నతి కల్పించాలని కోరారు. లేని పక్షంలో న్యాయ పోరాటం కొనసాగిస్తానని స్పష్టం చేశారు. హైకోర్టు న్యాయవాది పి.సూర్యతరణి పాల్గొన్నారు.

అంతర్రాష్ట్ర బైకు దొంగ అరెస్ట్

అల్లిపురం: ద్విచక్ర వాహనాలను దొంగిలిస్తున్న ఒడిశాకు చెందిన ఓ అంతర్రాష్ట్ర దొంగను టూటౌన్ క్రైమ్ పోలీసులు శనివారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. టూటౌన్ క్రైం ఎస్‌ఐ సునీల్ తెలిపిన వివరాలివి. ఈ నెల 9వ తేదీన రాత్రి కొబ్బరితోట, ఇమ్రాన్ టైర్ షాపు యజమాని షేక్ గఫార్ తన యమహా ఆర్15 బైకును షాపు భవనం ముందు పార్కు చేశారు. మరుసటి రోజు ఉదయం బైకు కనిపించకపోవడంతో టూటౌన్ క్రైం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి, క్రైం డీసీపీ కె.లతామాధురి ఆదేశాల మేరకు ఈస్ట్ సబ్‌డివిజనల్ క్రైం సీఐ సి.హెచ్. రాజులరాయుడు ఆధ్వర్యంలో ఎస్‌ఐ సునీల్, హెచ్‌సీ ఎం.డి.హాఫీస్, కానిస్టేబుళ్లు ఆర్.గోవిందరావు, ఎం.డి. అజీజుద్దీన్ బృందంగా ఏర్పడ్డారు. సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా దొంగను గుర్తించారు. అతను ఒడిశాలోని కోరాపుట్‌కు చెందిన అజిత్‌కుమార్ పాణిగ్రాహి అని తేలింది. నిందితుడిని అదుపులోకి తీసుకుని, అతని నుంచి యమహా ఆర్15తో పాటు ఒక హోండా లివో బైకును కూడా స్వాధీనం చేసుకున్నారు. విచారణలో అజిత్‌కుమార్ కోరాపుట్‌లో ఆరు బైకు దొంగతనం కేసుల్లో నిందితుడిగా ఉన్నట్లు పోలీసులు గుర్తించారు.

ముగిసిన అమరావతి చాంపియన్‌షిప్ పోటీలు

మధురవాడ: కొమ్మాది శాప్ స్టేడియంలో జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా నిర్వహించిన 'అమరావతి చాంపియన్‌షిప్ పోటీలు' ముగిశాయి. రెండు రోజుల పాటు జరిగిన ఈ జోన్-1 క్రీడల్లో ఉమ్మడి విశాఖ, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల నుంచి సుమారు 1,800 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఆర్చరీ, ఖోఖో, కబడ్డీ, వెయిట్‌లిఫ్టింగ్, అథ్లెటిక్స్, బాస్కెట్‌బాల్, వాలీబాల్ వంటి క్రీడాంశాల్లో పోటీలు జరిగాయి. విజేతలు తిరుపతిలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధించారు. క్రీడాకారులకు కనీస సౌకర్యాలు కల్పించడంలో నిర్వాహకులు విఫలమయ్యారని పలువురు వాపోయారు.

దుర్గాప్రసాదరావుకు నాద విద్యాభారతి బిరుదు


దుర్గాప్రసాద్‌కు స్వర్ణకమలం బహూకరిస్తున్న వైభవ్ జ్యూయలర్స్ చైర్‌పర్సన్ గ్రంథి మల్లికా మనోజ్

మద్దిలపాలెం: విశాఖ మ్యూజికల్ అకాడమీ 24వ వార్షిక జాతీయ పురస్కార సభ, ఆరు రోజుల సంగీత, నృత్య, నాటక ఉత్సవాలు కళాభారతిలో శనివారం ప్రారంభమయ్యాయి. ముఖ్య అతిథిగా జస్టిస్ డీవీఎస్ఎస్ సోమయాజులు, ఆత్మీయ అతిథిగా ఆర్కే మిషన్ వైజాగ్ కార్యదర్శి మహారాజ్, ఇతర ప్రముఖులు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ వేడుకలో ప్రముఖ వైలన్ విద్వాంసులు ద్వారం దుర్గాప్రసాదరావుకు 'నాద విద్యా భారతి' బిరుదుతో సత్కరించారు. వైభవ్ జ్యువెలర్స్ తమ కార్పొరేట్ సామాజిక బాధ్యతలో భాగంగా ఆయనకు స్వర్ణకమలాన్ని అందజేసింది. ఈ సందర్భంగా వైభవ్ జ్యువెలర్స్ చైర్‌పర్సన్ మల్లికా మనోజ్ మాట్లాడుతూ 23 ఏళ్లుగా కళాకారులను ప్రోత్సహిస్తున్నామని, భవిష్యత్తులో కూడా తమ సహకారం కొనసాగుతుందని తెలిపారు. ఆర్కే మిషన్ కార్యదర్శి మహారాజ్ మాట్లాడుతూ మన సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించడంలో కళాభారతి కృషి అభినందనీయం అని పేర్కొన్నారు. పురస్కార ప్రదానం అనంతరం ద్వారం దుర్గాప్రసాద్ రావు వైలిన్ కచేరీ ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసింది.

ఐవీఎఫ్ కేంద్రాల తనిఖీ

మహారాణిపేట: జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ పి. జగదీశ్వరరావు, ఇతర సరోగసీ బృందంతో కలిసి శనివారం నగరంలోని పలు ఐవీఎఫ్ కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ తనిఖీలో సంతానోత్పత్తి కేంద్రాలైన డాక్టర్ నీరజాస్ మామ్స్ ఫెర్టిలిటీ సెంటర్, ఆరాధ్య ఐవీఎఫ్ సెంటర్, రామ ఆస్పత్రి, ఆకర్ష ఫెర్టిలిటీ కేంద్రాలను సందర్శించారు. అక్కడ ఉన్న పరిస్థితులు, ఆపరేషన్ థియేటర్, వార్డు, స్కానింగ్ మిషన్లను పరిశీలించి, నిర్వాహకులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఏఆర్‌టీ కేంద్రాల నిర్వహణకు సరైన అనుమతులు ఉన్నాయో లేదో, వైద్యులు, ఇతర సిబ్బంది విద్యార్హతలు, ల్యాబ్ పరికరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. తనిఖీ బృందంలో విక్టోరియా ఆస్పత్రి గైనిక్ వైద్యురాలు విద్యారమ, కేజీహెచ్ రేడియాలజిస్ట్ డాక్టర్ రాధ, కేజీహెచ్ పెథాలజిస్ట్ డాక్టర్ టి. కిషోర్, కేజీహెచ్ సోషియాలజిస్ట్ డాక్టర్ శోభశ్రీ, సోషియాలజిస్ట్ ఎల్.వి. రమణి, ఎన్‌జీవో ప్రతినిధి కె. శివాజీ, మానిటరింగ్ కన్సల్టెంట్ డాక్టర్ బి. ఉమావతి, జిల్లా మీడియా విస్తరణాధికారి (డీఎంఒ) బి. నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

భూసేకరణ వేగవంతం


మాట్లాడుతున్న కలెక్టర్ హరేంధిర ప్రసాద్

మహారాణిపేట: జిల్లా పరిధిలో చేపట్టనున్న మెట్రో రైలు ప్రాజెక్టు, రైల్వే లైన్ల విస్తరణ పనులను వేగవంతం చేయాలని కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లో జరిగిన సమీక్ష సమావేశంలో ఆయన భూసేకరణ, నోటిఫికేషన్ల జారీ, మెట్రో రైల్ స్టేషన్ల పాయింట్లలో మార్పులు వంటి అంశాలపై చర్చించారు. ప్రధానంగా మెట్రో రైలు ప్రాజెక్టు, విశాఖపట్నం-గోపాలపట్నం 3, 4వ లైన్, పెందుర్తి-సింహాచలం నార్త్ స్టేషన్ మధ్య ఫ్లైఓవర్ నిర్మాణం, వడ్లపూడి జంక్షన్, గాజువాక కణితిరోడ్డు, దువ్వాడ- సింహాచలం లైన్ల మధ్యలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులకు సంబంధించి అన్ని రకాల పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు. అభివృద్ధి పనులకు ఆటంకం కలగకుండా తాగునీటి పైప్ లైన్లు, డ్రెయినేజీ, విద్యుత్ లైన్లను మార్చాలని సూచించారు. మెట్రో ప్రాజెక్ట్ ఫేజ్-1 పరిధిలోని ప్రభావిత కుటుంబాల పునరావాసం, పునర్నిర్మాణ పథకం కోసం సామాజిక సర్వే నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వ, ప్రైవేటు భూములను గుర్తించి తదుపరి చర్యలు తీసుకోవాలన్నారు. జేసీ కె.మయూర్ అశోక్, డీఆర్వో బి.హెచ్. భవానీ శంకర్, ఆర్డీవోలు పి.శ్రీలేఖ, సంగీత్ మాథూర్, ప్రత్యేక ఉప కలెక్టర్ సుధాసాగర్, మెట్రో ప్రాజెక్టు అధికారులు పాల్గొన్నారు.